

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

మంగళవారం,26 ఆగస్టు 2025

8 పేజీలు



## పిఠాపురంలో

# ప్రాణాలతో చెలగాటం...

### అనుమతులు లేకుండా పెట్రోల్ బంకు నిర్మాణం

- నిబంధనలకు విరుద్ధంగా జనావాసాల మధ్య నిర్మితమవుతున్న బంకు
- 2 కెఎల్ సామర్థ్యంతో రెండు భారీ ట్యాంకులు అమర్చిన యాజమాన్యం
- జనావాసాల మధ్య బంకు నిర్మాణం వెనుక భారీగా చేతులు మారిన నోట్ల కట్టలు
- పెట్రోల్ బంకు పేరు ఎత్తితే నీళ్లు నములుతున్న అధికారులు





పిఠాపురం పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా, ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా జనావాసాల మధ్య నిర్మితమవుతున్న పెట్రోల్ బంకు నిర్మాణం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. 2 కిలో లీటర్ల సామర్థ్యం గల రెండు అతిపెద్ద భారీట్యాంకులను బంకు యాజమాన్యం భూ పోరలను లోతుగా తవ్వి నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా నిర్మిస్తుండడం అక్కడివారిని కలవర పెడుతుంది. అసలు జనావాసాల మధ్య పెట్రోల్ బంకు నిర్మాణానికి అనుమతి ఇచ్చింది ఎవరు...?అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఒక పెట్రోల్ బంకు నిర్మించాలంటే కనీస నిబంధనలు పాటించాలన్న ఆలోచన లేకుండా... నివాస ప్రాంతాల మధ్య ఏ విధంగా పెట్రోల్ బంకు నిర్మాణం చేపడుతున్నారని, నివాస ప్రాంతాల మధ్య పెట్రోల్ బంకు నిర్మాణానికి అనుమతులు ఎలా వచ్చాయన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.అక్రమ పెట్రోల్ బంకు నిర్మాణంపై మరియు ఇంపాక్ట్ ఫీజ్ ఎగవేతపై ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో అందించిన క్షేత్రస్థాయిలో పరిశీలనాత్మక కథనం...

ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో

భూమిలోపల అతిపెద్ద సామర్థ్యం గల పెట్రోల్ మరియు డీజిల్ ట్యాంకులను నిర్మించడం ద్వారా ఏదైనా జరగరానిది జరిగితే భారీ మూల్యమే చెల్లించుకోవాల్సి వస్తుందన్న ఆందోళన అక్కడి వారిలో వ్యక్తం అవుతుంది.

**-పెట్రోల్ బంకు నిర్మాణానికి అసలు నిబంధనలు ఏమిటి...?**

ఆంధ్రప్రదేశ్ పెట్రోలియం ప్రొడక్ట్స్(లైసెన్స్ సింగ్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ సప్లయిస్) ఆర్డర్ నెంబర్ 1980 ప్రకారం...

- తరువాయి 2లో..



## క్రమశిక్షణ,అంకితభావంతో పని చేసే నాయకులకు, కార్యకర్తలకు పార్టీలో పెద్దపీట

- వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు





**కాకినాడ,మేజర్‌న్యూస్ :** పనిచేసే నాయకులు, కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ పెద్దపీట వేస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. స్థానిక కచేరిపేటలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా పార్లమెంట్ విస్తృతస్థాయి సమావేశంలో మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పార్లమెంటరీనియోజకవర్గ పరిశీలకులు, నియోజకవర్గస్థాయి పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, ముఖ్యపార్టీ కార్యకర్తలు విస్తృతంగా హాజరయ్యారు.కాకినాడ పార్లమెంటరీ నియోజకవర్గం అభివృద్ధి దిశగా పార్టీ

- తరువాయి 2లో..

## వర్తక,వాణిజ్య కేంద్రంగా

# రామచంద్రపురం

- చాంబర్ నూతన భవనం ప్రారంభ సభలో మంత్రి సుభాష్



**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :** రామచంద్రపురం నియోజవర్గాన్ని వర్తక, వాణిజ్య కేంద్రంగా తీర్చిదిద్దుతానని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక మహాలక్ష్మి నగర్లో సుమారు కోటి రూపాయలతో నూతనంగా నిర్మించిన ది రామచంద్రపురం చాంబర్ ఆఫ్ కామర్స్ భవన నిర్మాణాన్ని మంత్రి సుభాష్, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ సత్యం, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, మార్కెట్ యార్డ్ చైర్మన్ అక్కల యశ్వంత్ రాయ్ చేతుల మీదుగా సోమవారం ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నమంత్రి సుభాష్ మాట్లాడుతూ రామచంద్రపురాన్ని వర్తక, వాణిజ్య రంగాలతోపాటు అన్ని విభాగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. చిన్న చిన్న పరిశ్రమల ఏర్పాటు చేయటం ద్వారా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. వ్యాపారస్తుల శ్రేయస్సు కోరుతూ వారికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. చిరు వ్యాపారులు ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా చూసుకోవాలనిసూచించారు. ఈసందర్భంగా సుమారు కోటి రూపాయలు వెచ్చించి నూతన భవనాన్ని నిర్మించిచాంబర్ ఆఫ్కామర్స్కు అందించిన దాత, కామర్స్ అధ్యక్షులు కొవ్వూరి తాతారెడ్డిని మంత్రి సుభాష్ ప్రత్యేకంగా

- తరువాయి 2లో..

## అక్రమాలకు చెక్ పెట్టేలా

# స్మార్ట్ రేషన్ కార్డులు

- స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించిన మంత్రి కందుల దుర్గేష్
- రాష్ట్రంలో ఎక్కడి వారైనా, ఎక్కడి నుంచైనా రేషన్ తీసుకునే సదుపాయం కల్పించామన్న మంత్రి
- టెక్నాలజీని ప్రజల సంక్షేమం కోసం అమలుచేస్తున్న మొట్టమొదటి సీఎం చంద్రబాబునాయుడని పేర్కొన్న మంత్రి దుర్గేష్





**ఉమ్మడిగోదావరి జిల్లాల సూర్యబ్యూరో :** రేషన్, సరకుల పంపిణీలో అక్రమాలకు చెక్ పెడుతూ, రేషన్ వ్యవస్థను ప్రక్షాళనచేసేలా లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసినట్లు మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. సోమవారం తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ హాల్ నందు జిల్లా స్థాయిలో నిర్వహించిన స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీనిమంత్రి కందులదుర్గేష్ ప్రారంభించారు. ఈసందర్భంగా పలువురు లబ్ధిదారులకు మంత్రి కందుల దుర్గేష్ స్వయంగా స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ

- తరువాయి 2లో..

# పిఠాపురంలో ప్రాణాలతో చెలగాటం...

**మొదటిపేజి తరువాయి**

భవన అనుమతులు మరియు ప్రణాళికసమాచారప్రకారం,పెట్రోల్‌బంక్ నిర్మాణానికి సంబంధించి మున్సిపల్ కార్యాలయం/ స్థానిక పట్టణ ప్రణాళిక శాఖ జీవో ఎంఎస్ నెంబర్ 275, ఎమ్ఏ & యుడి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్మెంట్ జీవో ఎంఎస్ నెంబర్ 119 (2007)...పై జీవోలను అనుసరించి మున్సిపల్ పరిధిలో పెట్రోల్ బంక్ నిర్మించుకోవడానికి అనుమతులు తప్పనిసరిగా పొంది ఉండాలి. కానీ అప్పటికే నిర్మితమైన పట్టణ పరిధిలో జనావాసాల మధ్య (ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకుని) పెట్రోల్ బంక్ నిర్మాణం చేపట్టడం సాధ్యపడని అంశం. కానీ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ... జనావాసాల మధ్య పెట్రోల్ బంకు నిర్మిస్తున్న యాజమాన్యానికి ఏ విధంగా అనుమతులు లభించాయి అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది.

**-ఫైర్ సేఫ్టీ నిబంధనలు ఏమిటి...?**

నివాస ప్రాంతాల మధ్య పెట్రోల్ బంక్ నిర్మించేందుకు పెట్రోలియం మరియు సెఫ్టీ ఆర్గనైజేషన్ (పీఈఎస్ఓ) నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి. కానీ పిఠాపురం పట్టణంలో 2 కిలో లీటర్ల అతిపెద్ద సామర్థ్యం గల భారీ ట్యాంకులతో ప్రస్తుతం నిర్మితమవుతున్న పెట్రోల్ బంకు ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించడం గగనమనే చెప్పాలి. ఈ నిర్మాణం చుట్టూ మూడు వైపులా ఆనుకుని నివాస భవనాలు, ఎదురుగా ప్రజా రవాణా వ్యవస్థ (ఆర్టీసీ కాంప్లెక్స్) ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రాంగణంలో రెండు నూతన కళ్యాణ మండపాలు, నిత్యం భక్తులతో రద్దీగా ఉండే ఒక అతిపెద్ద చర్చి మరియు దేవాలయాలు, ప్రక్కనే బహుళ స్తుల భవనంలో ఒక బట్టల దుకాణం ఉన్నాయి. ఇటువంటి నివాస ప్రాంతంలో నూతన పెట్రోల్ బంక్ నిర్మాణానికి అనుమతులు లభించడం ఆశ్చర్యం కలిగించక మానదు.

**-పర్యావరణ అనుమతులు తప్పనిసరి...** సాధారణంగా పెట్రోల్ బంక్ నిర్మాణం చేపట్టేందుకు సిపిసిబి/ ఎస్ పిసిబి మార్గదర్శకాల ప్రకారం ఎన్ఓసి పొందవలసి ఉంటుంది. జనావాసాల మధ్య నిర్మితమైతే... ప్రజారోగ్యాన్ని, నివాస ప్రాంత పరిస్థితులన దృష్టిలో పెట్టుకుని మరిన్ని నిబంధనలు ఉంటాయి. వీటితో పాటు సంబంధిత ఆయిల్ కంపెనీ (ఐఓసీఎల్, హెచ్పీసీఎల్ , బీపీసీల్ మొదలగు వాటి అనుమతులు మరియు మార్గదర్శకాలు కూడా తప్పనిసరిగా పాటించాలి.

కానీ ఎటువంటి నిబంధనలు పాటించకుండా అధికార అండదండలతో... ( పెట్రోల్ బంక్ నిర్మాణం వరకు వెనుక భారీ ఎత్తున ముడుపులు చేతులు మారాయి అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి ) పిఠాపురం పట్టణంలో నివాస ప్రాంతాల మధ్య అతిపెద్ద భారీ ట్యాంకులతో నిర్మిస్తున్న పెట్రోల్ బంకు కలవరపెడుతుంది. నివాస ప్రాంతాల మధ్య పెట్రోల్ బంక్ నిర్మించాలంటే ల్యాండ్ కన్వర్షన్ సర్టిఫికెట్ను తీసుకోవలసి ఉంటుంది. కానీ స్థానిక అధికారులు మాత్రం తమకు ఏమీ సంబంధం లేదన్నట్టుగా... వ్యవహరిస్తూ అంతా (కుడా) మరియు (పాడా) పరిధిలో ఉంటుందని తప్పించుకునే ప్రయత్నం చేయడం ఆవేదన కలిగించే అంశం. ప్రజా భద్రతను, ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఎటువంటి అనుమతులు లేకుండా జనావాసాల మధ్య నిర్మితమవుతున్న పెట్రోల్ బంకుపై చర్యలు తీసుకుని నిర్మాణాన్ని తక్షణము నిలిపివేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# క్రమశిక్షణ,అంకితభావంతో పని చేసే నాయకులకు, కార్యకర్తలకు పార్టీలో పెద్దపీట

**మొదటిపేజి తరువాయి**

తలపెట్టిన కార్యక్రమాలు, జిల్లాలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలపై పార్టీ నాయకులతో వివరంగా చర్చించారు.జిల్లా పార్లమెంటరీ పార్టీఅధ్యక్షుడు ఎంపికపై ప్రతిపాదనలను మంత్రి అచ్చెన్నాయుడు స్వీకరించారు. ఆయా కమిటీల ఎంపికపై క్షేత్రస్థాయిలో పార్టీ నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ గ్రామ స్థాయి నుండి పార్లమెంటరీ స్థాయి వరకు పార్టీ బలోపేతానికి అందరూ ఏకమై పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్లమెంట్ స్థాయి కార్యకలాపాలలో క్రమబద్ధత, సమన్వయం అవసరమని, కొత్తగా నియమించబడిన మెయిన్ కమిటీ మరియు అనుబంధ కమిటీ సభ్యులు పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో పార్టీ బలం గ్రామాల నుండి పార్లమెంట్ స్థాయికి మరింత విస్తరించడమే ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ సమావేశం ద్వారా పార్లమెంట్ స్థాయి నాయకత్వం బలపడుతుందని, కార్యకర్తలకు మరిన్ని అవకాశాలు లభిస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యకర్తల కష్టసాధ్యమైన పోరాటం ద్వారానే పార్టీ విజయాలు సాధిస్తుందని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో పార్టీ కోసం అహర్నిశలు శ్రమించే నాయకుల వివరాలను అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి ఆయా కమిటీల్లో కీలక బాధ్యతలు అప్పగిస్తామని హామీ ఇచ్చారు. కమిటీల నియామకాలపై పార్టీ నాయకులు, కార్యకర్తల ప్రతిపాదనలను పార్లమెంట్ పరిశీలకులు అధ్యయనం చేసి అధిష్టానానికి నివేదిస్తామన్నారు. అనంతరం కమిటీల ఏర్పాటులో ఎవరికి స్థానం కల్పించాలనే విషయంలో పార్టీ అధిష్టానం తుది నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. పార్టీ కోసం క్రమశిక్షణ, అంకితభావంతో పని చేసే నాయకులకు రాష్ట్ర ముఖ్యమంత్రి, తెదేపా అధినేత నారా చంద్రబాబు, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష ఎల్లప్పుడూ పెద్దపీట వేస్తారని అన్నారు. కార్యకర్తే అధినేత అని భావిస్తూ, కార్యకర్తలను నాయకులుగా తీర్చిదిద్దే ఏకైక పార్టీ తెలుగుదేశం అని మంత్రి అచ్చెన్నాయుడు తెలియజేశారు.

# అక్రమాలకు చెక్ పెట్టేలా స్మార్ట్ రేషన్ కార్డులు

**మొదటిపేజి తరువాయి**

చేశారు.ఈసందర్భంగా లబ్ధి దారులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ గతంలో మాదిరి పెద్ద పుస్తకాల్లా కాకుండా ఏటీఎం కార్డు, ఆధార్‌కార్డుల తరహాలో జేబులో ఇమిడిపోయే విధంగా రాజముద్రతో పాటు లబ్ధిదారు చిత్రం ఉండే విధంగా స్మార్ట్ రేషన్ కార్డులు అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించామని వెల్లడించారు. వీటిలో క్యూఆర్ కోడ్ పొందుపరిచామన్నారు. కార్డుపై ముద్రించిన క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేస్తే కుటుంబ సభ్యుల వివరాలు, ఈకేవైసీ స్థితి, రేషన్ సరకుల వివరాలు, కేటాయించిన పరిమాణం, రేషన్ పొందిన స్థితి, డిపో వివరాలు తెలుస్తాయన్నారు. అంతేగాక రాష్ట్రంలో ఎక్కడి వారైనా, ఎక్కడి నుంచైనా రేషన్ తీసుకునే సదుపాయం కల్పించామని మంత్రి దుర్గేష్ వివరించారు. రేషన్ డీలర్ల వద్ద ఉండే ఈ-పోస్ యంత్రాలనూ కూటమిప్రభుత్వం ఆధునికీకరించిం దని మంత్రి దుర్గేష్ వివరించారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ కార్డుల పంపిణీలో నిడదవోలు నంబర్ 1 స్థానంలో ఉండటం ఆనందంగా ఉందన్నారు. కార్డుల పంపిణీలో తూర్పుగో దావరిలోనే నిడదవోలును నంబర్ 1 స్థానంలో నిలబెట్టినందుకు అధికార యంత్రాంగాన్ని మంత్రి కందుల దుర్గేష్ అభినందించారు. గత ప్రభుత్వం రేషన్ కార్డులపై ప్రత్యేక శ్రద్ధ వహించలేదన్నారు. ప్రజలకు అందించే బియ్యం, పంచదార, ఇతరత్రా రేషన్ సరకుల పంపిణీ విషయంలో సరైన రీతిలో పట్టించుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా జాతీయ ఆహార భద్రతా చట్టం అనుసరించి పేద ప్రజానీకానికి సక్రమంగా రేషన్ సరకుల పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రజల కోరిక మేరకు ఎండీయూ వ్యవస్థను రద్దు చేసి మళ్లీ రేషన్ డీలర్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. అంతేగాక గ్రామ సచివాలయ సిబ్బంది ద్వారా వృద్ధులు, విభిన్న ప్రతిభా వంతులకు రేషన్ పంపిణీ ఇంటివద్దనే జరిగేలా చర్యలు తీసుకున్నామన్నారు. 1-15వ తేదీ వరకు రేషన్ షాపులు ప్రజలకు అందుబాటులో ఉంచామన్నారు. తద్వారా ప్రజలు తమకు కుదిరిన సమయంలో రేషన్ తీసుకునే అవకాశాన్ని కల్పించామన్నారు.

సూపర్ సిక్స్ సూపర్ హిట్ : మంత్రి కందుల దుర్గేష్

గత ప్రభుత్వం ఖజానాను ఖాళీ చేసి వెళ్లినా కూడా ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. దేశంలో టెక్నాలజీని ఒడిసి పట్టుకొని ప్రజల సంక్షేమం కోసం అమలుచేస్తున్న మొట్టమొదటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని సాక్షాత్తు ప్రధానమంత్రి నరేంద్రమోదీ మెచ్చుకున్నారని మంత్రి దుర్గేష్ గుర్తుచేశారు. ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్, క్వాంటం కంప్యూటింగ్, వాట్సాప్ గవర్నెన్స్ తదితర అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని రాష్ట్రానికి తెచ్చిన వ్యక్తి సీఎం చంద్రబాబు అన్నారు. ఈ క్రమంలో స్మార్ట్ రేషన్ కార్డులు ప్రవేశపెట్టారని తెలిపారు.కార్యక్రమంలో జిల్లా తూర్పు గోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు, కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ ఏ.దుర్గేష్, డి.ఎస్‌వో వి.పార్వతి, నియోజవర్గ అబ్జర్వర్, నిడదవోలు పట్టణ మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, వైస్ చైర్మన్, తహసిల్దార్ బి.నాగరాజు నాయక్, నిడదవోలు జెడ్పీటీసీ, కూటమి పార్టీ మండల అధ్యక్షులు, పట్టణ, మండలాల కూటమి నాయకులు, స్మార్ట్ కార్డు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ సీటు సాధించిన యామిని సౌమ్యశ్రీని -అభినందించిన సీఎం చంద్రబాబు



పెద్దాపురంరూరల్,మేజర్‌న్యూస్ : పెద్దాపురం మండలం తిరుపతి గ్రామానికి చెందిన మాస చందర్రావు నూకరత్నం దంపతుల కుమార్తె మాసా యామిని సౌమ్యశ్రీ వైద్య విద్యా ప్రవేశాలకు నిర్వహించే నీట్‌పరీక్షలో విశేష ప్రతిభ కనబరిచింది. ప్రభుత్వ వైద్య కళాశాల రాజమండ్రిలో 2025-26విద్యా సంవత్సరానికి ఎంబిబి ఎస్ సీటు సాధించింది. ఈమేరకు సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా సత్కారాన్ని అందుకుంది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో చదివి విశేష ప్రతిభ కనబరిచిన ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన 55మంది విద్యార్థిని విద్యార్థులను సోమవారం అమరావతి సచివాలయంలో రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు ఘనంగాసత్కరించారు. సాధారణ నిరుపేద కుటుంబంలో పుట్టి ఎంబిబిఎస్ సీట్ సాధించి డాక్టర్‌గా ప్రవేశించబోతున్న కుమారి యామిని సౌమ్యశ్రీ విజయం పట్ల తల్లి దండ్రులు కుటుంబ సభ్యులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## వర్తక,వాణిజ్య కేంద్రంగా రామచంద్రపురం

**మొదటిపేజి తరువాయి**

అభినందించారు. వ్యాపారంతో పాటు, సేవా దృక్పథం కూడా కలిగి ఉండడం అభినందనీయమన్నారు. నియోజకవర్గంలో నిరుద్యోగులకు జాబ్ మేళాలు, మహిళలకు, వితంతువులకు ఉపాధి కల్పన ధ్యేయంగా కుట్టు మిషన్ల శిక్షణ, జ్యూట్ బ్యాగ్స్ తయారీ, ఎంబ్రాయిడరీ, బ్యూటీషియన్, కాస్మోటిక్, గృహోపకరణాల తయారీ వంటి వృత్తి విద్య కోర్సుల్లో ఉచిత శిక్షణలు ఇస్తున్నామన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ఒక ప్రత్యేకమైన ప్రణాళిక కలిగి ఉన్నామని, నియోజకవర్గం అభివృద్ధి కోసం ప్రభుత్వంతోపాటు, సిఎస్ఆర్ నిధులు ద్వారా మరింత ప్రగతి సాధిస్తామన్నారు. ఇక్కడ తయారుచేసిన వస్తువులు లోకల్ గానే కొనుగోలు జరిగేలా కృషి చేస్తున్నామన్నారు. దీనికి వ్యాపారస్తులంతా సహకరించాలని కోరారు. కార్మికులంతా ఐక్యమత్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఛాంబర్ అఫ్ కామర్స్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు తాతారెడ్డి, కంచుమర్తి బాబురావు లు మాట్లాడుతూ రామచంద్రపురం పట్టణంలో 27 యూనియన్లు పనిచేస్తున్నాయన్నారు. యూనియన్ల, కార్మికుల సమస్యలు పరిష్కారానికి చాంబర్ ఆఫ్ కామర్స్ కృషి చేస్తుందన్నారు. కార్మికుల సమస్యల పట్ల నిత్యం కృషి చేస్తున్న మంత్రి సుభాష్ చాంబర్ ఆఫ్ కామర్స్ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ముఖ్య అతిథులు మంత్రి సుభాష్, వాసంశెట్టి సత్యం, మార్కెట్ యార్డ్ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, పోలిశెట్టి చంద్రశేఖర్, గాదంశెట్టి శ్రీదేవి లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు తాతారెడ్డి, ఉపాధ్యక్షులు కంచుమర్తి బాబురావు, కార్యదర్శి పసుపులేటి వీర వెంకట సత్యనారాయణ మూర్తి, గౌరవ అధ్యక్షులు మూర్తి, పలు యూనియన్ల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్** : డిజిటల్ రేషన్ కార్డులు వలన రాష్ట్రంలో ఎక్కడి నుంచైనా రేషన్ పొందే సౌకర్యం కూటమి ప్రభ్యాన్ కల్పించడం జరిగిందని శాసన మండలి సభ్యులు సోము వీర్రాజు తెలియచేశారు. సోమవారం నగరంలోని 94వ వార్డులోని సుబ్బారావు నగర్‌లో కూడా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని కార్యక్రమంలో ఎమ్మెల్సీ సోము వీర్రాజు పాల్గొని కార్డులు అందజేసారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ఏటీఎం కార్డు తరహాలో రూపొందించిన ఈ స్మార్ట్ రేషన్ కార్డులపై లబ్ధిదారు చిత్రం, రాజముద్రతో పాటు క్యూఆర్ కోడ్ ముద్రించబడిందన్నారు. కార్డుపై ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే కుటుంబ సభ్యుల వివరాలు, రేషన్ సరకుల కేటాయింపు, ఈకేవైసీ స్థితి వంటి పూర్తి వివరాలు అందుబాటులో ఉండడం డిజిటల్ రేషన్ కార్డులు యెక్క ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. నియోజకవర్గంలాల్ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో తూర్పుగోదావరి జిల్లాలో 5,57,710 మంది కుటుంబాలకి డిమాండ్ రేషన్ కార్డులు పంపిణీకి సిద్ధం చేసినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు స్మార్ట్ రేషన్ కార్డులపై ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కూటమి నేతలు బొమ్మలు దాట్టు, రేలంగి శ్రీదేవి, వెంకట నాగేంద్ర, మీనాక్షమ్మ రాజబాబు, పిల్లి మాణమ్మ, తగరం సురేష్, కృష్ణుడు తదితరులు పాల్గొన్నారు.

# సుమనా 'మొక్క గణపతి'



**కాకినాడ, మేజర్ న్యూస్ :** వినాయక చవితి పర్వదినాన్ని పర్యావరణ పరిరక్షణతో జరుపుకోవాలని ఈ సంవత్సరం, గాడ్స్ క్రియేషన్స్ గిఫ్టింగ్ ప్లాంట్స్ సంస్థ అధినేత సుమనా సత్యనారాయణ కోరారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ ఒక వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించామని అందులో భాగంగా మొక్క గణపతిని రూపొందించామని ఆమె తెలిపారు. ఈ ఉద్యమంలో, ప్లాస్ట్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు బదులుగా మట్టితో చేసిన గణపతి విగ్రహాలను, అలాగే పండుగ తర్వాత గణపతి పేరు మీద ఒక మొక్కను నాటాలని మేము ప్రజలను ప్రోత్సహిస్తున్నామని ఆమె కోరారు. వినాయక చవితి వేడుకలను పర్యావరణానికి హానికరం కాని విధంగా నిర్వహించడానికి ప్రాధాన్య కల్పించడం ద్వారా మనతోపాటు మన తరానికి ఆరోగ్యాన్ని అందించిన వారవుతామని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇంట్లో గణపతి విగ్రహాన్ని ప్రత్యేకంగా రూపొందించిన కుండలో నిమజ్జనం చేసే పద్ధతిని సూచిస్తున్నామని ఇది సురక్షితమైనదని మరియు పర్యావరణ అనుకూలమైన నిమజ్జనం ప్రక్రియని వివరించారు. విగ్రహ నిమజ్జనం పూజ, ఇతర పండుగ కార్యక్రమాలు ముగిసిన తర్వాత, గణపతి విగ్రప ాన్ని ఆ కుండిలో మొక్కను మెల్లగా నిమజ్జనం చేయాలి. ఇది నిమజ్జనం సంప్రదాయాన్ని గౌరవించడమే కాకుండా, మన పర్యావరణాన్ని కూడా కాపాడుతామని సుమనా సత్యనారాయణ వివరించారు. ఈ పద్ధతి పర్యావరణానికి మేలు చేయడమే కాక నీటి కాలుష్యాన్ని తగ్గిస్తుందని అలాగే జలచరాలకు ఎటువంటి హాని కలగకుండా కాపాడుతుందని ఆమె అన్నారు. నిమజ్జనానికి వాడిన నీటిని మొక్కలకు పోయడం ద్వారా నీటి వృధా తగ్గించడమే కాక నీటి సంరక్షణను అలవాటు చేయడానికి దోహదపడుతుందన్నారు. పర్యావరణ పరిరక్షణకు సహాయ పడుతుందని అందుకే మొక్క వినాయకుని పూజించడం ద్వారా నిమజ్జన సమయంలో ఆ విగ్రహాన్ని నిమజ్జనం చేసిన వారానికే మొక్క రూపంలో తిరిగి వినాయకుని మనం దర్శించుకునే అవకాశం ఉంటుందన్నారు. గత ఆరు సంవత్సరాలుగా మొక్క వినాయకుని రూపొందించి భక్తులకు అందిస్తున్నామని, ఈ కార్యక్రమం ద్వారా పర్యా వరణ పరిరక్షణతో పాటు ఆధ్యాత్మిక వాతావరణం ఎంతో ఆనందంగా ఉంటుం దన్నారు. భారతీయ సాంప్రదాయాన్ని గౌరవిస్తూ నిమర్జనం విషయములో తీసుకున్న జాగ్రత్తల వల్ల ఇంటిల్లపాది భక్తితో వినాయక పూజ చేసుకుని సంప్రదాయం అలవరుతోందని సుమన సత్యనారాయణ అభిప్రాయం వ్యక్తం చేశారు. లాభా పేక్ష లేకుండా ఈ సేవా కార్యక్రమాన్ని వినూత్న రీతిలో పేరెంట్స్ సహకారంతో విజయవంతంగా నిర్వహిస్తున్నామని సత్యనారాయణ వివరించారు. బహుమతులు రూపంలో కూడా గిఫ్ట్ ప్లాన్స్ ఇవ్వడం ద్వారా జ్ఞాపికలు ఎల్లవేళలా సురక్షితంగాను గ్రీనరీగాను ఉంటుందని ఆ విధంగా అందరూ ఆలోచన చేయవలసిందిగా సుమనా సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. ఇతర వివరాలకు 9440276788లో సంప్రదించవచ్చని ఆమె సూచించారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

– డాక్టర్ దుర్గాప్రసాద్



**ఎటపాక, మేజర్ న్యూస్ :** సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నెల్లిపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ దుర్గాప్రసాద్ సోమవారం పత్రిక ప్రకటనలో తెలిపారు. వర్షాకాలం కారణంగా అంటు వ్యాధులు ఎక్కువగా ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున గ్రామీణ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని, అలాగే వృద్ధుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని ఆయన సూచించారు. వేడి పదార్థాలు మాత్రమే తీసుకోవాలి అని, కాచి చల్లార్చిన నీరు త్రాగాలి అని, లేకపోతే టైఫాయిడ్ మలేరియా వంటి జ్వరాలతోపాటు వాంతులు, విరేచనాలు వంటి వ్యాధులు వస్తాయి అని ఆయన అన్నారు. ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని, అలాగే మురికి నీరు నిల్వ లేకుండా చూడాలి అని అన్నారు. ఖాళీ టైరులు, వస్తువుల్లో మురికి గుంటల్లో నీరు నిల్వ లేకుండా చూడాలి అని లేనియెడల దోమ లార్వలు వృద్ధి చెంది క్రమేపీ దోమలు పెరుగుతాయి అని పేర్కొన్నారు. అందువల్లన వాటిలో నీరు నిల్వ లేకుండా చూడాలి అని అన్నారు. మురికి నీరు నిల్వ ఉన్న చోట వేస్ట్ ఆయిల్ పోయాలి అని అన్నారు. అలాగే క్లోరిన్ ట్యాబ్లెట్ పంపిణీ చేయడం జరిగింది అని పేర్కొన్నారు. ముఖ్యంగా దోమ తెరలు అందరు తప్పక వాడాలి అని వ్యక్తి గత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరు పాటించాలి అని ఆయన సూచించారు.

# సూపర్ 50 ప్రోగ్రాంలో గిరిజన విద్యార్థులకు ప్రత్యేక క్లాసులు



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన సంక్షేమ పాఠశాలల్లో చదువుతున్న 50 మంది బాల బాలికలను ఎంపిక చేసి సూపర్ 50 ప్రోగ్రాం ద్వారా ప్రత్యేక క్లాసులు తీసుకోవడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. సోమవారం స్థానిక గిరిజన సంక్షేమశాఖ బాలికల ఆశ్రమ పాఠశాలలో సూపర్ 50 ప్రోగ్రాం ద్వారా ఎంపిక చేసే విద్యార్థులకు రిటిన్ టెస్ట్ కార్యక్రమాన్ని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మాండయ్య, ఏజెన్సీ డీఈవో వై. మల్లేశ్వరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ సూపర్ 50 ప్రోగ్రాం ద్వారా ఎంపిక చేసేందుకు 35 పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు ఈ ప్రోగ్రాం ద్వారా ఎంపిక చేయుటకు 255 మంది బాలబాలికలకు రిటిన్ టెస్ట్ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ టెస్ట్‌లో మంచి మార్కులతో పాసైన 50 మంది బాలబాలికలను ఎంపిక చేసి బాలికలకు రంపచోడవరం మండలం కె.ఎర్రంపాలెం గిరిజన సంక్షేమశాఖ బాలికల ఆశ్రమ పాఠశాలలో, అదేవిధంగా బాలురకు దేవరపల్లి గిరిజన సంక్షేమశాఖ బాలుర ఆశ్రమ పాఠశాలలో ప్రత్యేకమైన విద్యను బోధించే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. సూపర్ ఫిఫ్టీ ప్రోగ్రాం ద్వారా బాగా చదువుతున్న బాల బాలికలకు ఇంటర్మీడియట్‌లో నచ్చిన సబ్జెక్టులలో చదువుకునే విధంగా ఈ ప్రోగ్రాం ఎంతో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ గిరిజన సంక్షేమ శాఖ అధికారులు కృష్ణమోహన్, నాగజ్యోతి, మండల విద్యాశాఖ అధికారి రమేష్, డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయం సూపరింటెండెంట్ బి.కిషోర్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ఆలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, కూటమి నాయకులు, వాడపల్లి దేవస్థానానికి కాబోయే చైర్మన్ ముదునూరి వెంకటరాజు అన్నారు. మండలం కేంద్రం ఆత్రేయపురం వేణుగోపాలస్వామి, రాజరాజేశ్వరిస్వామి దేవస్థానాల ఆలయ దర్మకర్తల మండలి చైర్మన్‌లుగా వేగేశ్న ప్రసాదరాజు (పీపీ), పులవర్తి కాశీవిశ్వనాథం, మరి కొంతమంది సభ్యుల చేత సోమవారం ఈవో నరేంద్ర ప్రమాణ స్వీకారాన్ని చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న పుష్కరాల నాటికి శిథిలావస్థలో ఉన్న ఆలయాలను అన్ని విధాలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఈ ఆలయ అభివృద్ధికి నూతనంగా ఎన్నికైన చైర్మన్‌లు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పి.ఎస్.రాజు, కూసంపూడి రామకృష్ణంరాజు, ముదునూరి రామభద్రిరాజు చేకూరి కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

## వెంకన్న అన్నదాన భవన నిర్మాణానికి విరాళాలు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి వకుళ మాత అన్నదాన భవన నిర్మాణానికి కపిలేశ్వరపురంకు చెందిన కొరపాటి వెంకటేశ్వరరావు, సూర్య ప్రమీల దంపతులు రూ.29,999లు; రాజమండ్రికి చెందిన పిఠాపురం తహాసిల్దార్ పిండి వీర వెంకట గోపాలకృష్ణ, గీత దంపతుల కుమార్తె శశి భాను, కుమారుడు హరిహర శ్రీ చరణ రూ.25,116లు; నిడదవోలుకు చెందిన నడుపల్లి పెద్రాజు, నాగ సత్య సూర్య కుమారి దంపతులు రూ.25,116లు విరాళంగా సమర్పించినారు. వీరికి ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. దాతలకు ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు స్వామివారి చిత్రపటం అందించారు.

## పర్యావరణహిత మట్టి గణపతినే పూజిద్దాం





**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక సాంబమూర్తినగర్‌లో గల ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు మట్టి గణపతి విగ్రహాలను గణపతి నవరాత్రుల సందర్భంగా కళాశాల సిబ్బందికి వితరణ చేశారు అని కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కరుణ మాట్లాడుతూ మట్టి గణపతి పూజించి, పర్యావరణాన్ని కాపాడాలని అవగాహన కల్పిస్తు వాలంటీర్లు స్వయంగా తయారు చేసిన వినాయక ప్రతిమలను కళాశాల సిబ్బందికి వితరణ చేశారు. సుమరుగా గత ఐదురోజులుగా తమ విద్యార్థినులు స్వయంగా వినాయక ప్రతిమలను తయారుచేయడం విశేషం. ఈ సందర్భంగా నిర్వహించిన వినాయక ప్రతిమ పోటీలలో విజయం సాధించిన ప్రథమ, ద్వితీయ విజేతలకు బహుమతులు అందించారు. సందర్భంగా కశాళాల వైస్ ప్రిన్సిపాల్ జి.నాగశ్రీకాంత్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని చేపట్టిన ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు మరియు ఎన్.ఎస్.ఎస్. బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.నాగశ్రీకాంత్, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్స్ సురేఖ దేవి, ఫిజికల్ డైరెక్టర్ యన్.సత్యవతి, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు పాల్గొన్నారు.

# రాష్ట్ర ర్యాంకులతో మొదటి ప్రయత్నంలోనే శ్యామ్ విద్యార్థుల ప్రభంజనం





కాకినాడ, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ మెగా డీఎస్సీ-2025 ఫలితాల్లో కాకినాడ శ్యామ్ ఇనిస్టిట్యూట్‌లో శిక్షణ పొందిన విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించినట్లు డైరెక్టర్ జి.శ్యామ్ తెలిపారు. డీఎస్సీ శిక్షణను ప్రారంభించిన మొదటి ప్రయత్నంలోనే వివిధ విభాగాలలో స్టేట్ ఫస్ట్ ర్యాంకులు మరియు జిల్లా ఫస్ట్ ర్యాంకులతో సంచలన విజయాలను సాధించారని ఆయన వివరించారు. విద్యార్థులను సోమవారం ప్రత్యేకంగా శ్యామ్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా శిక్షణ పొందిన విద్యార్థులు ఉత్తమ ర్యాంకులతో పాటు ప్రభుత్వం ప్రకటించిన ఫలితాలలో 75 శాతం పైగా విద్యార్థులు విజయం సాధించడం గర్వకారణంగా ఉందన్నారు. ఇంతటి అద్భుత విజయాలను సాధించిన అభ్యర్థులకు శ్యామ్ ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తూ భవిష్యత్తులో సమాజానికి మీ వంతు సేవలు అందించాలని ఆయన కోరారు. ఈ విజయ సాధనలో తమ వంతు కృషి చేసిన అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందాలను శ్యామ్ ప్రత్యేకంగా ప్రశంసించారు. ఆరు స్టేట్ ర్యాంకులతో పాటు స్కూల్ అసిస్టెంట్ సోషల్ విభాగంలో జిల్లా టాప్ ర్యాంకుల్లో పదిమంది అభ్యర్థులు విజయం సాధించారని శ్యామ్ వివరించారు. ఎస్.జి.టి. విభాగంలో జిల్లా టాప్ ర్యాంకులు సాధించిన తొమ్మిది మంది అభ్యర్థుల వివరాలను కూడా శ్యామ్ వివరించారు. సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ద్వారా శ్యామ్ ఇనిస్టిట్యూట్లో ఉచిత ఆన్లైన్ శిక్షణ పొందిన 260 మందికి గాను 63 మందికి పైగా అభ్యర్థులు ఉద్యోగాలు సాధించడమే కాకుండా ఎస్సీ, ఎస్టీ విభాగాలలో స్టేట్ ఫస్ట్ ర్యాంకులు కూడా సాధించడం జరిగిందని శ్యామ్ వివరించారు. స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించిన బి.హరీష్, బి.దిల్లేష్, వి.రమ్యశ్రీ, డి.బాలు నాయక్, ఎం.డేనియల్ కుమార్, సిహెచ్ భవాని వారిలో ఉన్నారని వివరించారు.

అదే విధంగా స్కూల్ అసిస్టెంట్ సోషల్ విభాగంలో జిల్లా పేపర్ ర్యాంకులతో విజయనగరం జిల్లా ఫస్ట్ ర్యాంక్ కే శ్రీకాంత్, గుంటూరు జిల్లా ఫస్ట్ ర్యాంకు జి.వి.ఎస్. సరళాదేవి, కర్నూలు జిల్లా 2 ర్యాంక్ వి.కోదండ రాముడు, శ్రీకాకుళం జిల్లా 3 ర్యాంక్ బి.హరీష్, అనంతపురం జిల్లా 3 ర్యాంక్ బి.జ్యోతి, విశాఖ జిల్లా 3 ర్యాంక్ కె.రాజు నాగేశ్వరరావు, పశ్చిమగోదావరి జిల్లా 5ర్యాంక్ టి.దుర్గాప్రసాద్, కడప జిల్లా 5 ర్యాంక్ టి.సత్యనారాయణ, చిత్తూరు జిల్లా 7ర్యాంకు పి.బాల మహేష్, తూర్పుగోదావరి జిల్లా 9 ర్యాంకు బి.దేవి మణికంఠ ఉన్నారని వివరించారు.

అదేవిధంగా ఎస్.జి.టి. విభాగంలో నెల్లూరు జిల్లా ఫస్ట్ ర్యాంక్ ఎస్.కె.నయాబ్ రసూల్, అనంతపురం జిల్లా ఫస్ట్ ర్యాంక్ సిహెచ్. దివ్యశ్రీ, కడప జిల్లా 2 ర్యాంకు ఎస్కే మోహుతాజ్, విశాఖ జిల్లా 3ర్యాంకు కే.శ్రీదేవి, శ్రీకాకుళం జిల్లా 4 ర్యాంక్ ఎం.అనురాధ, కృష్ణా జిల్లా 4 ర్యాంకు ఎల్.నాగసాయి లక్ష్మీ, విజయనగరం జిల్లా 5 ర్యాంకు కే.తులసి, ప్రకాశం జిల్లా 8 ర్యాంక్ ఆర్.రవీంద్ర, కర్నూలు జిల్లా 8 ర్యాంకు ఎన్.పెద్ద సుబ్బ లక్ష్మయ్య సాధించారని శ్యామ్ వివరించారు.

# సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి

**- కమిషనర్ భావన ఐఏఎస్**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** పౌరుల సమస్యలు త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులందరూ చొరవ చూపాలని నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఐఏఎస్ ఆదేశించారు. సోమవారం ఉదయం 9.30 నుంచి 10.30 వరకు జరిగిన డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమంలో ప్రజల నుంచి ఫోన్ ద్వారా మరియు ప్రత్యక్షంగా 22కిపైగా అర్జీలు స్వీకరించారు.

వీటిలో టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, శానిటేషన్ సంబంధిత సమస్యలు ప్రధానంగా ఉన్నాయి. ప్రజల సమస్యలను విని, వెంటనే పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. పరిష్కరించిన అర్జీల వివరాలు ఆన్లైన్లో పొందుపరచాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ కె.టి.సుధాకర్, డిప్యూటీ కమిషనర్ కె.శ్రీనివాసరావు, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీచరణ్, మేనేజర్ సీతారాం, టిపిఆర్ఓ శైలజ తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో గిరిజనులకు తెలియకుండానే వారి భూములు హాంఫట్!

**- ఐటీడీఏ పిఓ, సబ్ కలెక్టర్‌కు బాధితులు ఫిర్యాదు**

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు చెందిన కొన్ని భూములు ఎవరికి అమ్మకుండానే మైదాన ప్రాంతాలకు చెందిన కొంతమంది వ్యక్తులు నకిలీ పత్రాలు సృష్టించి, కబ్జా చేస్తున్న ఘటనలు వెలుగు చూస్తున్నాయి. ఇటీవల రంపచోడవరం మండలం బి. వెలమలకోట, జగమెట్లపాలెం గ్రామాలకు చెందిన గిరిజనులకు చెందిన భూములు కబ్జాకు గురైనట్టు బాధిత గిరిజనులు ఐటీడీఏ అధికారులకు ఫిర్యాదు చేయగా, తాజాగా మరో ఫిర్యాదు సోమవారం వెలుగు చూసింది. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం చిన్న బీరంపల్లి గ్రామంలో నివాసముంటున్న పండా చెంచన్న దొర కుమారుడు పండా చల్లన్న దొరకు బీరంపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలో 48/2ఎ, 48/2బి, 48/2సి, 48/డి అను సర్వే నంబర్లలో సుమారు రెండు ఎకరాల విస్తీర్ణంతో వంశపారపర్యంగా వస్తున్న పిత్రార్జితమైన భూమి కబ్జాకు గురైనట్టు ఫిర్యాదు చేసారు. ఆ భూమిలో భూమి యాజమాని చెల్లన్న దొర పొజిషన్‌లో ఉండగా, నేటికీ వ్యవసాయం చేసుకొని బ్రతుకుతున్నాడు. అయితే గత శుక్రవారం ఆ భూమిని కొనుగోలు చేయడానికి గుర్తు తెలియని వ్యక్తులు భూమి లోకి రావడంతో, ఎవరు మీరు ఎందుకు నా భూమిలోకి వచ్చారని ప్రశ్నించిన గిరిజన రైతుకు విస్తుపోయే నిజాలు బయటపడ్డాయి. వంశపారపర్యంగా వస్తున్న ఆ భూమి ఆయన పేరు



నుండి వేరొకరు పేరుకు మారింది. ఆదికవి నన్నయ యూనివర్సిటీ ప్రొఫెసర్ మల్ల భాస్కర్‌రావు అనే వ్యక్తి పేరు మీదకు మారిపోయినదని, గిరిజన రైతు చెల్లన్నదొర తన భూమికు ఎటువంటి అమ్మకాలు గానీ, లీజుకి ఇవ్వడం గాని, కౌలుకు ఇవ్వడం గానీ జరగలేదు. తన పేరున ఉన్న భూమి మల్లి భాస్కరరావు పేరుకి ఏ విధంగా మ్యుటేషన్ కాబడిందో తనకి తెలియదని, తన భూమి అన్యాక్రాంతం జరిగిందని బాధిత గిరిజనుడు లబోదిబోమంటున్నాడు. ఈ విషయమై సమగ్ర దర్యాప్తు చేసి అన్యాయం అయిపోయిన తన భూమిని తనకు ఇప్పించాలని రంపచోడవరంలో ఐటీడీఏ పిఓ, సబ్ కలెక్టర్‌ను కలిసి వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది.

# దేవరపల్లి పంచాయతీలో రూ.1.70 లక్షలు నిధులు గోల్‌మాల్



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని దేవరపల్లి గ్రామ పంచాయతీలో సుమారు ఒక కోటి అరవై లక్షల రూపాయలు నిధులు గోల్‌మాల్ చేసినట్లు మాజీ సర్పంచ్ నామాలు నాగేశ్వరరావు తెలిపారు. వాటిని తిరిగి రికవరి చేసీ సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం రావులపాలెం మండల తహాశీల్దార్ కార్యాలయం వద్ద దేవరపల్లి మాజి సర్పంచ్ నామాల నాగేశ్వరరావు అధ్యక్షతన ధర్న నిర్వహించడం జరిగింది ఎనిమిది రకాల డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహాశీల్దార్‌కు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పారా సంస్థ రావులపాలెం మండలం బ్లాక్ కో-ఆర్డీనేటర్ సాకా రాజారావు, నక్క ఐసయ్య, జి.చిన దుర్గా, ఎం.ప్రభాకర్, బి.ఎస్.డబ్లూ స్టూడెంట్స్ మరియు దేవరపల్లి గ్రామ యువకులు, పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలకి ప్రభుత్వం ఆంక్షలు విధించవద్దు

**- విశ్వ హైందవ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు డి.వెంకటేశ్వరరావు**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** విశ్వ హైందవ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు డి.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం పట్టణం లోని పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 27వ తేదీ వినాయకచవితిని పురస్కరించుకొని ముందుగా హైందవ సమాజానికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. విఘ్నాలు తొలగించే గణేష్ ఉత్సవాలకి ప్రభుత్వం ఏవిధమైన ఆంక్షలు విధించవద్దని ఆయన కోరారు. కొన్ని లక్షల మందికి జీవనాధారమైన గణేష్ ఉత్సవాలని వైభవంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని, హిందువులంతా భక్తితో గణేష్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలన్నారు. సినిమా పాటలు, అశ్లీల నృత్యాలు, వికృత రూపాలతో గణేష్ విగ్రహాలు లేకుండా ఛత్రపతి శివాజీ, బాలగంగాధర్ తిలక్ స్ఫూర్తితో కులాలకు, ప్రాంతాలకు అతీతంగా ఐకమత్యంగా ఈ ఉత్సవాలను నిర్వహించుకోవాలని తెలిపారు. స్వాతంత్రోధ్యమ సమయంలో భారతీయులను ఏకం చేయడానికి బాలగంగాధర్ తిలక్ మొట్టమొదట సారిగా పూణేలో బహిరంగ గణేష్ ఉత్సవాలు మొదలుపెట్టారని తెలియజేశారు. ఛత్రపతి శివాజీ వినాయక చవితి (గణేష్ చతుర్థి) స్వరాజ్ హిందూ స్థాపన కోసం ఆయన తన పాలనలో తన ప్రజలలో ఐక్యత మరియు సంస్కృతిని పెంపొందించడానికి ఈ పండుగను బహిరంగంగా జరుపుకునేలా ప్రారంభించారని తెలిపారు. మట్టి వినాయకుడిని పూజిద్దాం - పర్యావరణాన్ని పరిరక్షిద్దామన్నారు.మండపాలలో సినిమా హీరోలు, సినిమా పేర్లను అనుకరించి తయారు చేయబడిన విగ్రహాలను పెట్టవద్దని, గణపతి మండపాలలో ఉదయం, సాయంకాలం ధూప, దీప, నైవేదలతో పూజలు జరిగేటట్లు చూడాలన్నారు. సామూహిక భజనలు, విష్ణు, లలిత సహస్రనామ పారాయణాలు నిరంతరం జరిపే విధంగా వినాయక చవితి మండపం ఏర్పాటు చేసే సభ్యులు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి రోజు భక్తిని పెంచే విధంగా హరికథ, ధార్మికమైన ఉపన్యాసాలను కాని ఏర్పాటు చేయాలన్నారు. భక్తి చిత్రాలను ప్రదర్శించి, భక్తులకు హైందవ సాంప్రదాయాలు తెలియజేయాలన్నారు. మహిళలచే సామూహిక కుంకుమార్చనలు పూజలు చేయించి, బాలబాలికలకు పద్యాలు, గేయాలు, శ్లోకాలపై పోటీలు నిర్వహించి బహుమతులివ్వాలన్నారు. గణేష్ మండపాలలో ఛత్రపతి శివాజీ ఫొటో, బాలగంగాధర్ తిలక్ ఫొటో ఏర్పాటు అయ్యేలా చూడాలని మండపం నిర్వాహకులకు సూచించారు. మద్యం సేవించి గణేష్ నిమజ్జన కార్యక్రమాలు చేయడం సరికాదన్నారు. విశ్వ హైందవ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి మణికుమార్, నాగాభట్ల లక్ష్మణశర్మ, బూరి సురేంద్రదత్త, ఈశ్వర రావు, అరిగెల ప్రసాదరావు, చంద్రశేఖర్ ఈ పత్రికా సమావేశంలో పాల్గొన్నారు.

# ‘గిరిజన మ్యూజియం’ ఏర్పాటుకు వినతి

– ఐటీడీఏ గ్రీవెన్స్‌లో సమస్యలపై వినతులు



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** రంపచోడవరం డివిజన్ కేంద్రంలో ఆదివాసీ మ్యూజియం ఏర్పాటు చేయాలని ఐటీడీఏ పిఓకు గిరిజనులు విజ్ఞప్తి చేసారు. సోమవారం స్థానిక ఐటిడిఏ సమావేశపు హాలులో వివిధ శాఖల అధికారులతో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) కార్యక్రమాన్ని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్, ఐటీడీఏ ఏపీఓ జనరల్ డి ఎన్ వి రమణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ వివిధ సమస్యలపై ఈ వారం సుమారు 95 దరఖాస్తులు రావడం జరిగిందని తెలిపారు. సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను పిఓ ఆదేశించారు. రంపచోడవరం డివిజన్ కేంద్రంలో ఆదివాసీ మ్యూజియం ఏర్పాటు చేయాలని, అదేవిధంగా రంపచోడవరం జిల్లా ఏర్పాటు చేయాలని, లేకపోతే అల్లూరి సీతారామరాజు జిల్లాలోనే రంపచోడవరం ప్రాంతాన్ని కొనసాగించాలని ఆదివాసి చైతన్య వేదిక సంఘం అధ్యక్షులు వెదుర్ల లచ్చిరెడ్డి, గొర్లె చిన్న నారాయణరావు, తీగల బాబురావు, వంతు బాలకృష్ణ, ఎం వెంకటేశ్వరరావు దరఖాస్తు సమర్పించారు. మారేడుమిల్లి మండలం వేటుకూరు గ్రామంలోని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు ఎక్కువ మంది ఉన్నారని, ముగ్గురు టీచర్లను నియమించాలని వేటుకూరు పంచాయతీ సర్పంచ్ ఈతపల్లి మల్లేశ్వరి, ఈతపల్లి సిరిమల్ రెడ్డి దరఖాస్తు సమర్పించారు. పోలవరం ప్రాజెక్ట్ ముంపుకు గురైన దేవీపట్నం మండలం సీతారం గ్రామంలోని ముంపు బాధితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని, అదేవిధంగా పంటలకు సంబంధించి ఈ క్రాపింగ్ బుక్ చేయాలని సిరిసం సుబ్బన్న దొర, కుంజం వెంకటరమణ, సిరిసం కృష్ణమూర్తి దరఖాస్తు సమర్పించారు. మారేడుమిల్లి మండలం నర్సాపురం గ్రామంలో నా రేషన్ కార్డులో ఇతర కుటుంబాల పేర్లు నమోదు అయినవని, నమోదైన పేర్లు వలన తనకు ఎటువంటి ప్రభుత్వ పథకాలు అందడం లేదని వెంటనే రేషన్ కార్డులో నమోదైన ఇతరుల పేర్లు తొలగించాలని కాత్రం అప్పన్న దొర దరఖాస్తు సమర్పించారు. రంపచోడవరం మండలం చిన్న బీరంపల్లి గ్రామంలో సర్వే నెంబరు 48- 2ఎ లో 1.94 సెంట్ల భూమి మా వంశపార్యం నుండి వ్యవసాయం తీసుకుంటున్నామని, తన భూమి సమస్య పరిష్కరించాలని పండా రాజబాబు దొర దరఖాస్తు సమర్పించారు. పోలవరం ప్రాజెక్టు ముంపుంకు గురైన కచ్చులూరు గ్రామంలో తన భూమికి సంబంధించి ప్యాకేజీ కొంతవరకు ఇవ్వడం జరిగిందని, తనకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పూర్తిగా మంజూరు చేయాలని బేలం సీతారాములు దరఖాస్తు సమర్పించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి.అంబేద్కర్, గిరిజన పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ షరీఫ్, ఏడిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ డేవిడ్, డిఎల్‌డిఓ కె. కోటేశ్వరరావు, పిహెచ్ఓ దేవదానం, డిసిసి డివిజనల్ మేనేజర్ జయశ్రీ, ఎడీఏ శశి బిందు, ఏజెన్సీ డీఈవో వై. మల్లేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు గాబ్రియల్, సుబ్బయ్య, వెలుగు ఏపిడి దేగలయ్య, వైద్యాధికారులు డాక్టర్ శిరీష, స్పందన, తహసిల్దార్ బాలాజీ, సబ్ కలెక్టర్ కార్యాలయం పరిపాలనా అధికారిణి ఎం. సావిత్రి, డిప్యూటీ,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు పి.వెంకటరమణ, చైతన్య, రామచంద్రమూర్తి, శివ, మల్లికార్జునరావు, సిడిపిఓ కె.ఉమ, ఏఎమ్ఓ విజయభాస్కర్, డిప్యూటీ ఎంఈఓ వై.రాజబాబు, డిప్యూటీ తహసిల్దార్లు త్రిమూర్తులు, శ్రీధర్, స్వామి, రవీంద్రబాబు, గిరిజన సంక్షేమ డిడి కార్యాలయం సూపరింటెండెంట్ బి.కిషోర్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే ఎం.లక్ష్మణ్, పీఎంయు అధికారిణి చంద్రకళ పాల్గొన్నారు.

## పీపుల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి గణపతి పంపిణీ కార్యక్రమం




**రావులపాలెం, మేజర్ న్యూస్ :** పీపుల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక రావులపాలెం ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ఉచితంగా గత తొమ్మిది సంవత్సరాల నుంచి పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి గణపతి విగ్రహాలను అందించడం జరుగుతుంది. మట్టి గణపతులు పూజిద్దాం అంటూ అవగాహన కార్యక్రమం నిర్వహించి మట్టి గణపతులు పంపిణీ చెయ్యడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, కాశీ అన్నపూర్ణ సేవా సంస్థ అధ్యక్షులు గొలుగూరి సతీష్ రెడ్డి, పీపుల్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కొవ్వూరి సుధాకర్ రెడ్డి, పీపుల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# పీజీఆర్ఎస్‌కు 631 అర్జీలు

– జిల్లా కలెక్టర్ షణ్మోహన్

**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కార్యక్రమంలో అందిన అర్జీలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి సంతృప్తికరమైన పరిష్కారాలు చూపాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు.



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్..జేసీ రాహుల్ మీనా, ట్రైనీ కలెక్టర్ మానీషబీ జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ.శ్రీనివాసు, సీపీవో పీ త్రినాథ్, జీజీహెచ్ ఎస్డీసీ ఎన్.శ్రీధర్ ఇతర అధికారులతో కలిసి హాజరై, కాకినాడ జిల్లా చుట్టుప్రక్కల నుంచి వచ్చిన ప్రజల నుంచి విన్నపాలను అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన విచారాణ చేపట్టి తగిన పరిష్కారం అందించాలని అధికారులను ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు, కార్డులోని పేర్లు మార్పులు చేర్పులు, పింఛన్లు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, రీ సర్వే, ఆక్రమణలు తొలగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుధ్యం, తల్లికి వందనం ఆన్ లైన్ సమస్యలు వంటి అంశాలకు చెందిన మొత్తం 631అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ..ప్రతి వారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం పురోగతిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. ఈ నేపథ్యంలో ఆయా శాఖల్లో నమోదైన అర్జీలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి అర్జీదారులకు సంతృప్తికరమైన పరిష్కారం అందివ్వాలన్నారు. పరిష్కరించిన దరఖాస్తులను జిల్లా అధికారి ఆడిటింగ్ చేయాలని ఆయన సూచించారు. జిల్లా స్థాయి అధికారి ఆడిట్ చేసి నివేదిక పంపించిన తర్వాత వాటిని రాష్ట్రస్థాయిలో ఆడిట్ కి పంపించడం జరుగుతుందని ఆయన తెలిపారు. మళ్ళీ మళ్ళీ దరఖాస్తులు నమోదు అవుతున్న అంశాలపట్ల అధికారులు దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి హాజరు కాలేకపోయిన అర్జీదారులు తమ అర్జీలను మీకోసం.ఏపీ.జివోవి.ఇన్ వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చునని జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్జీదార్లు తమ యొక్క అర్జీల నమోదు, అర్జీల ప్రస్తుత స్థితికి సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి టోల్ ఫ్రీ నెంబర్ 1100కి నేరుగా కాల్ చేయవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని కాపాడుదాం

– డాక్టర్ రావు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రపంచంలోనే పర్యావరణం అత్యంత ప్రమాదకరంగా ఉన్న దేశాలలో భారతదేశం ఒకటని సుధా యూరాలజీ హాస్పిటల్స్ అధినేత పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ ఎస్వీఎస్ రావు అన్నారు. స్థానిక భానుగుడి సమీపాన డాల్ఫిన్ హోటల్ అధినేత బదిరెడ్డి వెంకన్న ఆధ్వర్యంలో హోటల్ దగ్గర ఏర్పాటుచేసిన పర్యావరణహిత వినాయక ప్రతిమలను సోమవారం డాక్టర్ ఎస్.వి.ఎస్. రావు చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రావు మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా పర్యావరణహిత వినాయక ప్రతిమలను ఉచితంగా ప్రజలకు అందజేస్తూ సమాజానికి ఎంతో మేలు చేస్తున్నారని బదిరెడ్డి వెంకన్నను అభినందించారు. సమాజ హితాన్ని కాంక్షించడంలో బదిరెడ్డి వెంకన్న చేస్తున్న కార్యక్రమాలు స్ఫూర్తిదాయకంగా ఉన్నాయని డాక్టర్ రావు అన్నారు. రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే సేవా కార్యక్రమాలలో తన వంతు సహాయం అందిస్తూ ఎన్నో మంచి కార్యక్రమాలు బదిరెడ్డి వెంకన్న మిత్రులు మరియు సభ్యులలో కలిసి జరిపించడం అభినందనీయమని అన్నారు. భవాని డెంటల్ హాస్పిటల్ అధినేత రోటరీ వృద్ధాశ్రమ కమిటీ చైర్మన్ డాక్టర్ సతీష్ మాట్లాడుతూ అన్న దాన కార్యక్రమాలలో బదిరెడ్డి వెంకన్న స్వచ్ఛందంగా నిర్వహిస్తూ ఎంతోమందికి స్ఫూర్తిగా ఉన్నారని చెప్పారు .పర్యావరణహిత వినాయక ప్రతిమలు సుమారు 1000 కి పైగా ఉచితంగా పంపిణీ చేస్తూ తన సామాజిక బాధ్యతను నెరవేరుస్తున్నారని వెంకన్నను కొనియాడారు .కార్యక్రమంలో రోటరీ బ్లడ్ బ్యాంక్ కార్యదర్శి మాచారెడ్డి,జి కే శ్రీనివాస్ ,లంక సాయిబాబు ఏపీడబ్ల్యూజే కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు స్వాతి ప్రసాద్ తో పాటు పలువురు పాల్గొన్నారు. అంతకుముందు డాక్టర్ ఎస్.వి.ఎస్. రావును బదిరెడ్డి వెంకన్న శాలువాతో సత్కరించి జ్ఞాపిక బహుకరించారు.

## ఎస్పీని కలిసిన సమితి ప్రతినిధులు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఈనెల 27 నుంచి చవితి ఉత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సమితి అధ్యక్షులు ఎనిమిరెడ్డి మాలకొండయ్య, కార్యదర్శి శ్రీ చిట్నీడి శ్రీనివాస్, తోపాటు సమితి ప్రతినిధులు జి.వి.ఎస్. శర్మ, కందాల రవీంద్రనాథ్, గోడి వెంకట్ ,చెక్క రమేష్, గాదే శివరామకృష్ణ సోమవారం జిల్లా సూపర్ ఇన్ టెండెంట్ ఆఫ్ పోలీస్ బిందు మాధవ్‌ను కలిశారు. చవితి ఉత్సవాలు సెప్టెంబరు 6,7 తారీఖుల్లో జిల్లాలో సామూహిక నిమజ్జనోత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు పోలీస్ యంత్రాంగం నుంచి చేపట్టవలసిన కొన్ని సూచనలు ప్రతిపాదనలు వినతి పత్రం ఇచ్చి ఎస్పీతో చర్చించడం జరిగింది.అనుమతించిన కాకినాడ (అర్బన్)లో జగన్నాథపురం రెండు బ్రిడ్జిల నడుమ వినాయక సాగర్ ప్రాంగణంగా పిలవబడుతున్న ప్రాంతం వద్ద, వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న జెట్టి ప్రాంతం వద్ద, కాకినాడ (రూరల్) సూర్యాపేట బీచ్ వద్ద మినహా మరి ఎక్కడ నిమజ్జనోత్సవం అనుమతించరాదని, చవితి వేడుకల సందర్భంగా పందిళ్ళ వద్ద ఎటువంటి శాంతి భద్రతల సమస్య తెలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, నగరంలో అదేవిధంగా కాకినాడ రూరల్‌లో రాత్రివేళ గస్తీని ముఖ్యంగా పందిళ్లు వద్ద గస్తీని పెంచాలని, జిల్లాలో నిమజ్జనోత్సవం జరుగు రెండు రోజులు అనగా సెప్టెంబర్ 6 మరియు 7 తేదీలలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, పందిరి నిర్వాహకులను గణేశ భక్తులను చిన్న చిన్న కారణాలతో స్టేషన్లకు పిలిపించి వేధించకుండా స్టేషన్ స్థాయి సిబ్బందికి తగిన ఆదేశాలు ఇవ్వాలని కోరారు. 37 సంవత్సరాలుగా నిమజ్జన సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నగరంలో అదేవిధంగా కాకినాడ రూరల్‌లో బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీస్ యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంవత్సరం కూడా అవసరమైన మేరకు నిమజ్జన ప్రాంతాలలో అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని కోరారు.

# మట్టి వినాయకుడిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం

**– ఆదిత్య యూనివర్సిటీలో మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమంలో డా.ఎన్.సతీష్ రెడ్డి**



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ క్యాంపస్ నందు శ్రీ శారద రామకృష్ణ సేవా సమితి పెద్దబ్రహ్మదేవం సభ్యుల ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆదిత్య యూనివర్సిటీ డిప్యూటీ ప్రో. ఛాన్సలర్. డా.ఎమ్.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని పూజకు అందరూ మట్టి వినాయక ప్రతిమలను వినియోగించి పర్యావరణాన్ని పరిరక్షించాలి అని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రో.ఛాన్సలర్. డా. నల్లమిల్లి సతీష్ రెడ్డి మాట్లాడుతూ ప్రకృతి సంబంధమైన వినాయక చవితి పర్యావరణ హితం అయిన మట్టి వినాయక ప్రతిమలను ఉపయోగించి అందరూ పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో, రసాయనాలతో కూడిన వివిధ రంగులు ఉపయోగించి తయారు చేసిన విగ్రహాలు వాడటం వల్ల అది నీటిలో తొందరగా కరగకుండా అనేక అనర్థాలకు హేతువు అవుతున్నాయని నీరు, వాతావరణం కలుషితం అవుతుంది. తద్వారా అనేక రోగాలు వ్యాప్తి చెందుతున్నాయి అన్నారు. శ్రీ శారదా రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో సమితి సభ్యులు, మరియు ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల సిబ్బంది సహకారంతో గత 16 సంవత్సరాల నుండి ఉచిత మట్టి వినాయక ప్రతిమల పంపిణీ చేస్తూ కరపత్రాల ద్వారా ప్రజల్లో అవగాహన కలిపించడానికి కృషి చేస్తున్న సభ్యులను డా.ఎన్.సతీష్ రెడ్డి, డా.ఎం.ఎస్.రెడ్డి అభినందించారు. విజ్ఞులైన ప్రతి ఒక్కరు బాధ్యతతో పర్యావరణ పరిరక్షణకు నడుం కట్టాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రో.వైస్ ఛాన్సలర్స్ డా. ఎస్. రమాశ్రీ, డా.ఎ. రమేష్, రిజిస్ట్రార్ డా. జి. సురేష్, డా.వానతి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్స్ . ఎ.వి.బి.ఎస్.శర్మ, టి. రామచంద్రన్, పున్నం నాగేశ్వరావు సమితిఅధ్యక్షుడు తోటకూర గంగాధర్, సభ్యులు జి.ప్రకాశరావు, పి.సత్యనారాయణరెడ్డి,తొగరు శ్రీనివాస్,జి.వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# సూర్య నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ



**పెరవలి, మేజర్ న్యూస్ :** అన్నవరప్పాడు గ్రామ జనసేన అధ్యక్షుడు పొప్పుప్పు సూర్య నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆగస్టు 25వ తేదీ సోమవారం అన్నవరప్పాడు గ్రామం మొత్తం గడపగడపకు మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. రంగుల విగ్రహాలు వద్దు మట్టి విగ్రహాలు ముద్దు అనే స్లోగన్ తో గత కొన్ని సంవత్సరాల నుంచి గ్రామంలో వినాయక మట్టి వినాయక ప్రతిమలను పంచి పెట్టడం జరుగుతుంది అందులో భాగంగా ఈరోజు కూడా పంచి పెట్టడం జరిగిందని జనసేన నాయకులు తెలియజేశారు.రాజకీయ విషయాల్లోనే కాకుండా దైవ కార్యక్రమాల్లో కూడా కూడా తనదైన భక్తి భావం చూపిస్తున్న అన్నవరప్పాడు జనసేన గ్రామ అధ్యక్షుడు మరియు అన్నవరప్పడు పరశురాముడు పీఠం అయ్యప్ప స్వామి వారి సన్నిధానంలో గురు స్వామి అయిన పొప్పుప్పు సూర్య నాగేశ్వరరావును పలువురు గ్రామస్తులు అభినందించారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 5 అర్జీలు



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** సోమవారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమానికి 5 అర్జీలు వచ్చినట్లు ఆర్డీఓ కె.శ్రీరమణి తెలిపారు. ఈ అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని ఆర్డీఓ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డివిజన్‌లోని వివిధ శాఖల డివిజన్ స్థాయి అధికారులు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 26 వివేకానంద ఐటీఐ వద్ద జాబ్ మేళా




**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ నైపుణ్యభివృద్ధి సంస్థ మరియు జిల్లా ఉపాధి కార్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో తూర్పు గోదావరి జిల్లాలోని నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు రాజమండ్రి రూరల్ నియోజకవర్గంలోని వివేకానంద ఐటీఐ ప్రాంగణంలో ఈ నెల 26వ తేదీన "మెగా జాబ్ మేళా" నిర్వహించను న్నట్లు జిల్లా ఉపాధి అధికారి కే హరీష్ చంద్ర ప్రసాద్, జిల్లా నైపుణ్యభి వృధి అధికారి వి గణేష్ మురాళి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో పది ప్రముఖ కంపెనీలు హాజరుకానున్నాయని ఆయన తెలిపారు. వీటిలో గల వివిధ ఉద్యోగాలలో పనిచేయడానికి 10వ తరగతి, ఐటీఐ, మరియు డీగ్రీ పాస్ లేదా ఫెయిల్ పూర్తి చేసిన 19 నుంచి 35 సంవత్సరాలలోపు వయస్సు గల వారు అర్హులని ఆయన తెలియ చేశారు. ఆగస్టు 26 మంగళవారం రోజున నిర్వహించే "జాబ్ మేళా" కు హాజరయ్యే అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం ద్వారా సదరు ఉద్యోగాలకు ఎంపిక చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఆసక్తి,తగిన అర్హతలు గల అభ్యర్థులు ముందుగా నైపుణ్యం పోర్టల్ నందు తమ పూర్తి వివరాలతో పేరు నమోదు చేసుకోవాలన్నారు. రిజిస్టర్ చేసుకున్న సదరు అభ్యర్థులు" జాబ్ మేళా" కు రెజ్యూమెలతో పాటు ఆధార్,ఇతర సర్టిఫికెట్ల జిరాక్సు కాపీలతో, సిద్ధపడి ఈనెల 26వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటలకు ధావలేశ్వరం స్థానికి వివేకానంద ఐటీఐ వద్దకు రావాలని జిల్లా ఉపాధి అధికారి హరీష్ చంద్ర ప్రసాద్, మరియు జిల్లా నైపుణ్యభివృధి అధికారి మురళి తెలిపారు.మరిన్ని వివరాలకు 9988853335 నంబర్లను ఆఫీస్ పని వేళలు ఉదయం 10 నుంచి సాయంత్రం 5.00 వరకు సంప్రదించాలని కోరారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు వేగ నియంత్రణ బోర్డులు

**– దాతలు సహకరిస్తే మరిన్ని బోర్డులు పెడతాం**

**– పెరవలి ఎస్ఐ ఎం.వెంకటేశ్వరావు**




**పెరవలి, మేజర్ న్యూస్ :** పెరవలి పోలీస్ స్టేషన్ ఏరియాలో ఉన్న హైవే రోడ్డుపై ఇటీవల తరచూ ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నందున వాటిని నివారించడానికి వేదాద్రి ట్రేడర్స్ మరియు అపోలో టైర్స్ డీలర్స్ నిర్వహించుచున్న పెరవలి మండలం ముక్కామల గ్రామానికి చెందిన మానేపల్లి శ్రీనివాసరావు అను వారు 4 స్టాపర్స్ బోర్డ్స్ రు20 వేల రూపాయల విలువైన స్టాపర్స్ బోర్డులను పెరవలి పోలీసు స్టేషన్‌కి ఇవ్వడం జరిగినది అని పెరవలి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ యం.వెంకటేశ్వరరావు మేజర్ న్యూస్ కు తెలియజేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు దాతలు ముందుకు వచ్చి మరిన్ని బోర్డులు అందజేస్తే మరింత సమర్థవంతంగా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని ఆయన అన్నారు.

## ప్రగతి కళాశాలలో వర్క్ షాప్ నిర్వహణ



**గండేపల్లి,మేజర్‌న్యూస్ :** సూరంపాలెం ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల డేటా సైన్స్ విభాగం స్టూడెంట్ చాప్టర్ వారి ఆధ్వర్యంలో బిటెక్ డేటా సైన్స్ విద్యార్థిని, విద్యార్థులకు బ్రెయినోవిజన్, హైదరాబాద్ వారి సహకారంతో మెర్న్ స్టాక్ టెక్నాలజీస్ ఫర్ బిల్డింగ్ డేటా–డ్రైవన్ వెబ్ యాప్స్ అను అంశము పై మూడు రోజుల పాటు వర్క్ షాప్ నిర్వహిస్తున్నామని కళాశాల చైర్మన్ డా.పరుచూరి కృష్ణారావు తెలియచేసారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, తమ ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో ఇటువంటి నూతన టెక్నాలజీల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడ ద్వారా వారిని భవిష్యత్తు అవసరాల ఉపయోగపడే మంచి ఇంజనీర్లుగా తయారుచేస్తోందని పేర్కొన్నారు.అనంతరం రిసోర్స్ పర్సన్స్, బ్రెయినోవిజన్ వారు మాట్లాడుతూ మెర్న్ స్టాక్ అనేది చాలా త్వరితంగా ఆధునికంగా సమర్థవంతంగా కొత్త వెబ్ యాప్స్ ను డెవలప్ చేయడానికి ఉపయోగపడతాయని పేర్కొంటూ, వాటి ఉపయోగాలను వివరించారు. ఈ టెక్నాలజీని నేర్చుకోవడం ద్వారా ఫ్రంట్ ఎండ్ బ్యాక్ ఎండ్ మరియు డేటా బేస్ ను ఎలా సమర్థవంతంగా తయారు చేసి ఉపయోగించవచ్చో తెలియజేసారు. ఈ టెక్నాలజీని ఎక్కడెక్కడ వినియోగిస్తారో కూడా విశదీకరించారు. ఈకార్యక్రమంలో కళాశాల డేటా సైన్స్ విభాగాతిపతి ఎంవి రాజేష్,డైరెక్టర్ మానేజ్మెంట్ ఎంవి హరనాధబాబు, వైస్ ప్రెసిడెంట్ ఎం సతీష్, డైరక్టర్–అకడమిక్స్ డా కె సత్యనారాయణ, ప్రిన్సిపాల్ డాజి.నరేష్,ప్రోగ్రామ్ కోఆర్డినేటర్లు మరియువిద్యార్థులు పాల్గొన్నారు.

## ఆదికర్మ యోగి పథకంపై అవగాహన కార్యక్రమం



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** ఆదికర్మ యోగి పథకంపై మండలంలోని పలుశాఖల అధికారులకు రాజవొమ్మంగిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సోమవారం స్థానిక మండల పరిషత్ సమావేశపు హాలు నందు ఎంపీడీవో ఎల్.యాదగిరిశ్వర రావు ఆధ్వర్యంలో ట్రైబల్ వెల్ఫేర్ డిఈ గౌతమి అవగాహన కల్పించారు. ఆది కర్మ యోగి పథకం ఎంపిక చేసిన గ్రామాల్లో యాక్షన్ ప్లాన్, మ్యాపింగ్ తయారు చేయాలని సూచించారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఎంఈఓ 2 సురయ్య రెడ్డి, ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈ నాయక్, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శిలు, సచివాలయం సిబ్బంది, మెడికల్ సిబ్బంది ఉన్నారు.

# నందమూరి బాలకృష్ణకు "వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్"

### – ఎమ్మెల్యే నల్లమిల్లి హర్షం వ్యక్తం



**అనపర్తి, మేజర్‌న్యూస్ :** భారతీయ సినిమా రంగంలో 50 ఏళ్ల అసాధారణ ప్రయాణాన్ని పురస్కరించుకుని అగ్రకథానాయకుడు, హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణకు లండన్ కి చెందిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ (డబ్ల్యు.బి.ఆర్)గోల్డ్ ఎడిషన్‌లో చోటు దక్కడం సంతోషదాయకమని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ భారతీయ చిత్ర పరిశ్రమలో ఈ గౌరవాన్ని పొందిన తొలి నటుడిగా ఈ ఘనతని సాధించిన స్వర్గీయ నందమూరి తారకరామారావు గారి తనయులు హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ గారి గొప్పతనం వెండితెరని మించి విస్తరించిందని, బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ చైర్మన్ గా ప్రజలకు అందించిన సేవల్ని ప్రశంసించారు.ఆయన అంకితభావం, సామాజిక సేవ స్ఫూర్తిదాయకం అన్నారు. వారి మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరుకుంటూ,ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కృత్తివెంటి పేర్రాజు పంతులు

# నిస్వార్థ సేవలు స్ఫూర్తిదాయకం

- శ్రీ కృత్తివెంటి పేర్రాజు పంతులు ఎడ్యుకేషనల్ ట్రస్ట్ పాలకమండలి సమావేశంలో మంత్రి సుభాష్
- ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మన్‌గా నాయుడు మాస్టర్ ప్రమాణ స్వీకారం



**రామచంద్రపురం,మేజర్‌న్యూస్ :** సమాజ శ్రేయస్సు కోరుతూ స్వలాభం ఆశించకుండా తన యావదాస్తిని సమాజానికి దానం చేసిన శ్రీ కృత్తివెంటి పేర్రాజు పంతులు ఉన్నత సేవలు స్ఫూర్తిదాయకమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. సోమవారం శ్రీ కృత్తివెంటి పేర్రాజు పంతులు విద్యా ప్రాంగణంలో జరిగిన ఎడ్యుకేషనల్ ట్రస్ట్ నూతన పాలకమండలి ప్రమాణ స్వీకార మహోత్సవంలో మంత్రి సుభాష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తొలుత ట్రస్ట్ నూతన చైర్మన్ గా సలాది వెంకటప్పనాయుడు (నాయుడు మాస్టర్), సభ్యులుగా మార్నీ సుబ్బారావు, కొండపల్లి చిరంజీవి రవికుమార్, బాలాంత్రపు లక్ష్మీ సరస్వతి, శిరిగినీడి దుర్గ ప్రసాదరావు, అంపోలు వరలక్ష్మి, సరాల సురేష్, బండి సత్యవాణి, ముచ్చుమిల్లి సుజాత తదితరులు మంత్రి సుభాష్, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత రాయ్, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ తదితరుల ఆధ్వర్యంలో, వేద పండితుల ఆశీర్వచనాల మధ్య ప్రమాణ స్వీకారం చేశారు. దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ బాలాజీ రామ్ ప్రసాద్ పాలకమండలితో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం జరిగిన సమావేశంలో మంత్రి సుభాష్ మాట్లాడుతూ సమాజ సేవ కోసం, నిరుపేదలకు విద్య అందించేందుకు పేర్రాజు పంతులు తన యావదాస్తిని దారాదత్తం చేయడం అభినందనీయమన్నారు. ఆనాడు నిస్వార్థంగా ఇచ్చినదానం నేడు లక్షల మంది విద్యాభివృద్ధికి ఉపయోగపడుతుందన్నారు. పాలిటెక్నిక్ కళాశాల, వెటర్నరీ కళాశాల, జూనియర్, డిగ్రీ కళాశాలల ద్వారా విద్యావ్యాప్తి జరుగుతుందన్నారు. పేర్రాజు పంతులు గారి ఆశయాలు నెరవేర్చేందుకు, పూర్వ వైభవం తెచ్చేందుకు నూతన పాలక కమిటీ చైర్మన్ నాయుడు మాస్టర్ ఆధ్వర్యంలో కృషి చేయాలన్నారు. పేర్రాజు పంతులు 96 ఎకరాలు భూమిని ట్రస్టు కి ఇవ్వటం ఎందరికో ఆదర్శం అన్నారు. డిగ్రీ కళాశాలకు పేర్రాజు పంతులు పేరు పెట్టేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు.

నూతన చైర్మన్ వెంకటప్ప నాయుడు మాట్లాడుతూ ఎంతో విశిష్టత కలిగిన శ్రీ కృత్తివెంటి పేర్రాజు పంతులు విద్యా ట్రస్టులో చదివిన ఎంతోమంది దేశం గర్వించదగ్గ స్థాయిలో స్థిరపడ్డారన్నారు. టీచర్‌గా 36 సంవత్సరాలు బాధ్యతగా పని చేశాను అని, అదే స్ఫూర్తితో పని చేస్తానన్నారు. కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ విద్యాదాత ఏ ఆశయంతో తన యావదాస్తిని ట్రస్ట్ కు అంకితం ఇచ్చారో.. నూతన పాలకవర్గంఆఉన్నత ఆశయాలను నెరవేర్చేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఆర్ బాలాజీ రామ్ ప్రసాద్, పాలక వర్గ సభ్యులు, పలువురు కూటమి పార్టీ నాయకులు, కృత్తివెంటి విద్యాసంస్థల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జీరో బ్యాలెన్స్ ఇండిపెండెంట్ షార్ట్ మూవీ విడుదల చేసిన జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ




**జగ్గంపేట,మేజర్‌న్యూస్ :** గోకవరం మండలం మల్లవరం గ్రామానికి చెందిన మరిసేదుర్గాప్రసాద్ హైదరాబాదులో ఫిలిం ఇండస్ట్రీలో గత 6సంవత్సరాలుగా పనిచేసి అనుభవం పొంది,జీరో బ్యాలెన్స్ ఇండిపెండెంట్ షార్ట్ మూవీకి దర్శకత్వం వహించారు. తన అభిమాన నాయకుడు జగ్గంపేట ఎమ్మెల్యే శ్రీ జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా ప్రారంభించడానికి ఆగస్టు 25వ తేదిన జగ్గంపేట ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా షార్ట్ మూవీని ప్రారంభించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ తనకు వైబ్రేజ్ ఎంటర్టైన్మెంట్ అధినేత అందూరి శీను సినిమా అవకాశం ఇచ్చారని , నన్ను ముందు ఒక షార్ట్ ఫిలిం తీయమని కోరడంతో సీనియర్ నటులు, నూతన నటులతో జీరో బ్యాలెన్స్ అనే ఈ షార్ట్ మూవీని తీయడం జరిగిందని ఈరోజు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా ప్రారంభిస్తున్నామని ఈషార్ట్ మూవీ ని అందరూ సోషల్ మీడియాలో చూసి లైక్ అండ్ సబ్స్క్రైబ్ చేయవలసిందిగా కోరుచున్నానని మీ ప్రాంత వాసిగా సినీ ఇండస్ట్రీలో నిలదొక్కునేందుకు మీ అందరి సహాయ సహకారాలు కావాలని ఆయన కోరారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ మంచి మెసేజ్ ఉన్న షార్ట్ మూవీ తీశారని ఈ రోజుల్లో జరుగుతున్న ఆన్లైన్ మోసాలను కళ్ళకు కట్టినట్టుగా చూపించారని దుర్గాప్రసాద్ సినీ రంగంలో అగ్ర దర్శకుల్లో ఒక దర్శకుడిగా పేరు తెచ్చుకుని ఈ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని దుర్గాప్రసాద్ దీవించారు.ఈ కార్యక్రమంలో జీను మణిబాబు, మారిశెట్టి భద్రం, బుర్రి సత్తిబాబు, మల్లవరం సర్పంచ్ యిడుదుల అర్జునరావు, రాయి సాయి, మరిసే సత్యనారాయణ, యిడుదుల సూరిబాబు,యిడుదుల వీరబాబు, ఇంటి గణేష్ , అందే రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## అర్జీదారుల సమస్యలు సత్వర పరిష్కారం



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** మీకోసంలో అర్జీదారుల సమస్యలకు నిర్ణీత గడువు లోపుగా సంతృప్తే కొలమానంగా పరిష్కారం చూపాలని కొవ్వూరు ఆర్డీఓ కార్యాలయ కెఆర్ సి తాహిసిల్దార్, పి. అచ్యుత కుమారి అన్నారు. సోమవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన "పి జి ఆర్ ఎస్ – మీ కోసం" వేదికలో వచ్చిన అర్జీలను కె ఆర్ సి తాహిసిల్దార్ స్వీకరించారు. ఈ సందర్భంగా అచ్యుత కుమారి మాట్లాడుతూ 12 మీకోసం పిజిఆర్ఎస్ ద్వారా అర్జీలు వచ్చా యని తెలిపారు. వారంలో రెండు రోజులు ఆయా ప్రభుత్వ శాఖలకు సంబంధించి జిల్లా అధికారి, డివిజన్ అధి కారులతో సమావేశం నిర్వహిం చి అర్జీలు పరిష్కరించే విధంగా చర్య లు తీసుకుంటామన్నారు. మీ కోసంలో వచ్చిన ప్రతి అర్జీని పరిశీలించి, వారు సంతృప్తి చెందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్జీల పరిష్కారంలో బాధ్యతా యుతంగా వ్యవహరించాలని, నిర్లక్ష్యా నికి తావులేకుండా అధి కారులు, అంకిత భావంతో జవా బుదారీతనంతో పనిచేయాలని సూచించారు. పీజీఆర్ఎస్‌లో ప్రజల నుంచి అందిన అర్జీల పరిష్కార సర ళి పై ప్రధానంగా దృష్టి సారించాల న్నారు.పి జి ఆర్ ఎస్ కార్యక్రమాన్ని అత్యంత పారదర్శకంగా నిర్వహించి క్షేత్రస్థాయిలో ఉత్పన్న మయ్యే సమస్యలకుక్షేత్ర స్థాయిలోనే మంచి పరి ష్కార మార్గాలు చూపిం చి అర్జీలు రీఓపెనక్కు ఆస్కారం లేకుండా చూడాలన్నారు.

## నగర పంచాయతీ కార్యాలయం వద్ద నిరసన



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** ఇటీవల ఏలేశ్వరం నగర పంచాయతీలో అవినీతికి పాల్పడిన కమిషనర్ ను,డిస్మిస్ చేయాలంటూ నగర పంచాయతీ కార్యాలయం వద్ద సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా కార్యదర్శి కొసిరెడ్డి గణేష్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ప్రజలకు సేవ చేయవలసిన ప్రభుత్వ అధికారులు కాసులకు కక్కుర్తి పడటంలో ఆంతర్యం ఏమిటని ఆయన ధ్వజమెత్తారు. నగర పంచాయతీ ఎదురుగా ఉన్న నరసరాజు చెరువులో అక్రమ కట్టడాలు వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. నగర పంచాయతీ పరిధిలో వినోద్ మిశ్రానగర్ నందు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న వీధిలైట్లు, డ్రైనేజీ, తాగునీటి కుళాయిలు, చెత్త సేకరణ తొట్టెలు ఏర్పాటు ఏర్పాటు చేయకపోవడంపై ధ్వజమెత్తారు. త్వరితగతిన సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమ చేపడతామని ఈ సందర్భంగా కొసిరెడ్డి గణేష్ మీడియాతో తెలిపారు. ఈ కార్యక్రమంలో గండేటి నాగమణి, ఒడ్డి ఆనందపాల్, స్వాముల కుశల, కందుల ప్రసాద్, గుమ్మడి పాదాలమ్మ, నాగులపల్లి అర్జునుడు, కందుల వరలక్ష్మి, గోనాపు సాయి, దొమ్మేటి లక్ష్మి, తిరుమల అజ్జమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## మండల టిడిపి అధ్యక్షులు జీను మణిబాబును సత్కరించిన టిడిపి మహిళలు



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** స్థానిక జేవియర్ అపార్ట్మెంట్ వద్ద జగంపేట మండలం కాట్రావులపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అంగన్వాడీ సెక్రెటరీ పోలినాటి ధర్మానందకుమారి శాస్త్రి, మండల తెలుగుదేశం పార్టీ మహిళా కార్యదర్శి ఎల్లాటి అమ్మాజీ, గుండుపల్లి సుజాత, జె కొత్తూరు గ్రామానికి చెందిన తిప్పన సత్యవతి తదితరులు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జీను మణిబాబుని ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మా అభిమాన నాయకులు జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ ఆశీస్సులతో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియమితులైన జీను మణి బాబుని మర్యాదపూర్వంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తామని అన్నారు.

# మట్టి వినాయకుడిని పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం..

– పెద్దాపురం డి.ఎస్.పి శ్రీహరి రాజు



సామర్లకోట, మేజర్ న్యూస్ : వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని పూజకు అందరూ మట్టి వినాయక ప్రతిమలను వినియోగించి పర్యావరణాన్ని పరిరక్షించాలి అని పెద్దాపురం డి.ఎస్.పి. శ్రీహరి రాజు పిలుపునిచ్చారు. సోమవారం పెద్దబ్రహ్మదేవం శ్రీ శారదా రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిధిలుగా పాల్గొన్న శ్రీహరి రాజు, తాసిల్దార్ కొవ్వూరి చంద్ర శేఖర్ రెడ్డి మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షణ కోసం సమితి చేస్తున్న కృషిని కొనియాడారు. పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలని కోరుతూ అవగాహన కొరకు ఈ విధంగా మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తూ అవగాహన కల్పిస్తున్న సభ్యులను అభినందించారు. సమితి గౌరవ సభ్యులు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత తోటకూర సాయి రామ కృష్ణ మాట్లాడుతూ యువత స్వచ్ఛంద సంస్థలు, నాయకులు మట్టి వినాయక ప్రతిమలు వినియోగించే విధంగా ప్రజలలో అవగాహన కలిగించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. సీనియర్ జర్నలిస్ట్ అడపా వెంకట్రావు మాట్లాడుతూ ప్రకృతికి హాని కలిగించే ఖరీదైన రంగు రంగు ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాలు వినియోగించి పర్యావరణానికి హాని చేయవద్దు అని కోరారు. మట్టిలో నీటిలో త్వరితముగా కరిగిపోయే మట్టి వినాయక ప్రతిమలను వినియోగించాలని ఇతర పదార్థాలతో చేసిన విగ్రహాలు వినియోగించి మన భావితరాలకు ముప్పు కొనితేవడం మంచిది కాదని, పర్యావరణ సంబంధమైన వినాయక చవితి పర్యావరణ హితంగా జరిపి ప్రకృతిని కాపాడాలని అన్నారు.

ఈ సందర్భంగా సమితి అధ్యక్షుడు జాతీయ పర్యావరణ మిత్ర అవార్డు గ్రహీత తోటకూర గంగాధర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు గత 20 సంవత్సరాలుగా శ్రీ శారదా రామకృష్ణసేవా సమితి,పెద్దబ్రహ్మదేవం వారి ఆధ్వర్యంలో మట్టితో చేసిన వినాయక విగ్రహాలు అవగాహన కోసం కరపత్రాలను పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ విగ్రహాలలో విత్తనాలు పెట్టి తయారుచేయించడం జరిగిందని అవి నిమజ్జనం అనంతరం మొక్కలు వచ్చే విధంగా ఏర్పాటు చేశామని తద్వారా పర్యావరణ పరిరక్షణకు మొక్కల ఆవశ్యకతను తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు టి. వి. వి.సత్యనారాయణ, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు వి. సుబ్రహ్మణ్యం, జోజిబాబు, బాల గణితావధాని కాప్ జెమిని కంపెనీ బెంగళూరు ప్రతినిధి తోటకూర సాయి వంశీ, హుబినో టెక్నాలజీస్ చెన్నై ప్రతినిధి వట్టూరి హరిబాబు, సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ




ఏలేశ్వరం, మేజర్ న్యూస్ : బాలాజీ చౌక్ సెంటర్లో వినాయక చవితి సందర్భంగా మార్స్ కంప్యూటర్ అధినేత అడపా దుర్గారావు ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేశారు. సుమారు 900 మట్టి వినాయక ప్రతిమలను భక్తులకు అందజేశారు. 13 సంవత్సరాలుగా మార్స్ కంప్యూటర్స్ ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేపట్టడంపై పలువురు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించే దిశగా వినాయక చవితి పండుగను జరుపుకోవాలని కోరారు. గ్రామాలలో వినాయక మండపాలలో మట్టి విగ్రహాలను ప్రతిష్టించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోరాడ శ్రీనివాసరావు, కోరాడ రాజు, ప్రగడ మధు, కర్రీ చైతన్య, నూకరత్నం, వెంకీ చంటిబాబు, రత్నం పాల్గొన్నారు.

# నవోదయలో గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన



పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం జవహర్ నవోదయలో జిల్లా ఎస్‌పి జి.బిందుమాధవ్, డిఎస్‌పి డి.శ్రీహరిరాజుల ఆదేశాల మేరకు పెద్దాపురం సిఐ విజయశంకర్ సోమవారం విద్యార్థులకు గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్‌పై అవగాహన కల్పించారు. అలాగే యాంటి డ్రగ్స్, రోడ్ సేఫ్టీ, సైబర్ క్రైమ్ వంటి వాటిపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నవోదయ విద్యార్థులు, సిబ్బంది, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# "సూపర్ సిక్స్ - సూపర్ హిట్" - ఎమ్మెల్యే నల్లమిల్లి

– మహిళా సంక్షేమానికి పెద్దపీట వేసిన కూటమి ప్రభుత్వం
– అనపర్తిలో బహిరంగ సభకు భారీగా తరలివచ్చిన మహిళలు




అనపర్తి,మేజర్‌న్యూస్ : కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఒక్కొక్కటిగా నెరవేస్తూ వస్తుందని సూపర్ సిక్స్ పథకాలని సూపర్ హిట్ అవుతున్నాయని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా అనపర్తిలో ఏర్పాటుచేసిన బహిరంగ సభకు నియోజకవర్గంలోని మహిళామణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేసిందని, ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారని స్త్రీ శక్తి మహిళలకు ఉచిత బస్సు పథకం ద్వారా మహిళలందరూ సంతోషంగా ప్రయాణం చేస్తున్నారని, తల్లికి వందనం, చెప్పిన ప్రకారం పెన్షన్ అమలు, అన్నదాత సుఖీభవ, దీపం పథకం, అంగన్వాడి వ్యవస్థ బలోపేతం వంటి అనేక కార్యక్రమాలను కూటమి ప్రభుత్వం చేపట్టడం జరిగిందని, పి 4 కార్యక్రమం ప్రారంభించారని, నిరుద్యోగులకు 16,300 మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టి మోసగించిందని, కూటమి ప్రభుత్వం ప్రజల పక్షాన నిలబడి ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని అన్నారు. ఈరోజున ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని మెచ్చుకుంటున్నారని, కూటమి ప్రభుత్వానికి అండగా నిలుస్తున్నారని అన్నారు. ఈరోజున ఈ బహిరంగ సభకు సుమారు 6000 మంది మహిళలు రావడం చాలా ఆనందదాయకమని, మహిళాలు అందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు నల్లమిల్లి మనోజ్ రెడ్డి, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రికార్డుల నిర్వహణ, బిల్లుల తయారీపై ఎంపిడిఓలకు శిక్షణ



పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం మండల పరిషత్ కార్యాలయం నందు ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం, తూర్పుగోదావరి జిల్లాల పరిధిలోని ఎంపిడిఓలకు సామర్లకోట ఇటిసి నందు నిర్వహించుచున్న శిక్షణ కార్యక్రమం, ఫీల్డ్ ఎక్స్‌పోజర్ విజిట్‌లో భాగంగా సోమవారం పెద్దాపురం మండల పరిషత్ కార్యాలయం నందు రికార్డుల నిర్వహణ, వర్క్‌బిల్లుల తయారీ విధానం, వర్క్ బిల్లుల ద్వారా రికవరీ చేయబడిన సొమ్ములు ప్రభుత్వ ఖజానాకు జమ చేయబడు విధానం, మండల పరిషత్ ఎన్‌వల్ అకౌంట్స్ తయారీ విధానం, మండల పరిషత్ వార్షిక బడ్జెట్ తయారీ విధానం, సాధారణ నిధులు మరియు కంటింజెంట్ బిల్లులు తయారీ విధానం మొదలగు వాటిపై పెద్దాపురం ఎంపిడిఓ డి.శ్రీలలిత, సూపరింటెండెంట్ సత్యనారాయణమూర్తిలు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా జిల్లాల పరిధిలోని సుమారు 40 మంది ఎంపిడిఓలు, ఇటిసి కోర్స్ డైరెక్టర్ ఎస్.ఎస్.ఎస్. శర్మ, డిప్యూటీ ఎంపిడిఓ జి.వి.శేఖర్ రెడ్డి, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రూ.13.98 లక్షలు శ్రీ మరిడమ్మ హుండీ ఆదాయం



పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ, వ్యవస్థాపక ధర్మకర్త ఛైర్మన్ సి.హెచ్.హర్ష, దేవదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ (సి.ఎఫ్.ఓ) వి.పల్లంరాజుల ఆధ్వర్యంలో సోమవారం హుండీల లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ తెలుపుతూ 34 రోజుల మధ్య కాలానికి హుండీల ద్వారా రూ.13,82,449/- మరియు అన్నదానం ద్వారా రూ.16, 516/- మొత్తం రూ.13,98,965/- ఆదాయం సమకూరినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటి సభ్యులు, భక్తులు, గ్రామ నాయకులు, పోలీస్, రెవెన్యూ సిబ్బంది, వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని),రాయ విజయ్‌కుమార్, సిబ్బంది వెంకటరమణ, క్రాంతివీర్, గౌరి, వరహాలు, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక -"మీ కోసం"ద్వారా స్వీకరించిన ప్రతి అర్జీకి త్వరిత పరిష్కారం



రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్ : ప్రజల నుంచి వచ్చే సమస్యలను వేగంగా పరిష్కరించి పూర్తి స్థాయి న్యాయం చేయాలని డివిజన్ స్థాయి అధికారులకు ఆర్డీవో ఆర్. కృష్ణ నాయక్ సూచించారు. సోమవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన "పి.జి.ఆర్.ఎస్ – మీ కోసం" కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ప్రజల నుంచి మొత్తం 19 అర్జీలు స్వీకరించామ న్నారు. ప్రతి అర్జీని నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించాలని సంబంధిత శాఖలకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. అంతేకాకుండా, ప్రజలు తమ సమస్యలను 1100 కాల్ సెంటర్ నంబర్‌కి ఫిర్యాదు చేయవచ్చని ఆయన సూచించారు.